

# ఎల్లో సింగం

YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ // ఎడిటర్ సూర్యచౌదరి



సంపుటి: 1 | సంచిక: 203 | పేజీలు 9 | వేల 4/- | శనివారం 25 జూలై 2025


# ఐయమ్ ఏ మార్గదర్శి

- కుప్పంలో 250 పేద కుటుంబాల దత్తత
- చెప్పడమే కాదు.. ఆచరణే నా మార్గం
- విజన్ డాక్యుమెంట్‌తో వెలుగుల బాట
- కుటుంబాల ఆదాయం పెరిగేలా ప్రణాళికలు... సర్వే
- ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి దశ అమలు
- నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శులు: సీఎం స్పష్టం
- బంగారు కుటుంబాల అభివృద్ధికి ప్రతి మూడు నెలల సమీక్ష
- ఐయమ్ ఏ మార్గదర్శి పోస్టర్ ఆవిష్కరణ
- పీ4పై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్




*ఐయామ్ మార్గదర్శి"... ఇది నినాదం కాదు, బాధ్యత. పేదలకు చేయూతనిచ్చే పీ4 ఉద్యమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ముందుకు వచ్చి, కుప్పంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా చెప్పడమే కాదు... ఆచరిస్తూ మార్పుకు మార్గం చూపిస్తున్నారు. ప్రతి కుటుంబానికి ప్రత్యేక విజన్ డాక్యుమెంట్, ఆదాయం పెరిగే ప్రణాళికలు, లక్ష్యసాధనకు స్పష్టమైన దిశా నిర్దేశంతో, పీ4 ఉద్యమం ఆగస్టు 15న మొదటి దశకు సిద్ధమవుతోంది. ఇవాళ్టి బంగారు కుటుంబాలు, రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్న దృఢమైన ఆశయంతో, ఈ ఉద్యమం ప్రతి పౌరుని భాగస్వామిగా చేయాలన్న సంకల్పంతో ముందుకెళుతోంది.*

## పీ4లో నేను సైతం

**- సీఎం కుటుంబం**

- ❑ పేదరికానికి శాశ్వత పోరాటం ప్రారంభం
- ❑ 5.74 లక్షల బంగారు కుటుంబాలు దత్తత
- ❑ 15 లక్షల లక్ష్యం దిశగా పీ4 వేగం
- ❑ 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో సీఎం స్పష్టత
- ❑ ఆగస్టు 10లోగా సర్వే పూర్తి చేయండి
- ❑ ఎన్ఆర్ఐలతో గ్రామాల దత్తత
- ❑ ఫండ్-ఎ-నీడ్ ద్వారా నేరుగా సాయం
- ❑ కార్పొరేట్ భాగస్వామ్యంతో కమ్యూనిటీ అభివృద్ధి
- ❑ డిజిటల్ ప్రచారం... ఆటోమెసేజ్‌తో అవగాహన
- ❑ ఒక్కొక్కరికి ఒక్క కుటుంబం - అదే మార్పు
- ❑ సామూహిక బాధ్యతకు మార్గదర్శుల స్ఫూర్తి కావాలి
- ❑ ఇప్పటివరకు రాష్ట్రంలో 5,74,811 బంగారు కుటుంబాల దత్తత

## అమరావతి ఆగదు.. మాటిచ్చాం... కార్యాచరణ ప్రారంభం!

**రాజధానిపై దుష్ప్రచారాలను నమ్మొద్దు: మంత్రి నారాయణ**



- ◆ 3 ఏళ్లలో అమరావతి 100% పూర్తవుతుంది
- ◆ మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు, వసతులందుబాటులోకి
- ◆ పాత తప్పిదాల్ని సరిదిద్దే నూతన ఆత్మవిశ్వాసం
- ◆ సింగపూర్-ఏపీ సంబంధాల పునరుద్ధరణ దిశగా చర్యలు
- ◆ దశల వారీగా 4000 ఫ్లాట్లతో టౌన్‌షిప్ నిర్మాణం
- ◆ రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులకు వేగం
- ◆ యూనివర్సిటీలు, హాస్పిటల్స్, స్కూళ్లతో సమగ్ర ప్రణాళిక
- ◆ సింగపూర్ ఒప్పందం నిలిపివేసిన వైసీపీ ధోరణి వల్ల నష్టం
- ◆ నెమ్మదిగా కాదు.. నిర్దిష్టంగా ముందుకు అమరావతి

ఎల్లో సింగం ఆధ్వర్యంలో

## జీవితాన్ని మత్తులో నాశనం చేయవద్దు

- యువతకు 'ప్రజానాడి' పిలుపు






# ఐయమ్ ఏ మార్గదర్శి

- కుప్పంలో 250 పేద కుటుంబాల దత్తత
- చెప్పడమే కాదు.. ఆచరణే నా మార్గం
- విజన్ డాక్యుమెంట్‌తో వెలుగుల బాట
- కుటుంబాల ఆదాయం పెరిగేలా ప్రణాళికలు... సర్వే
- ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి దశ అమలు
- నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శులు: సీఎం స్పష్టం
- బంగారు కుటుంబాల అభివృద్ధికి ప్రతి మూడు నెలల సమీక్ష
- ఐయమ్ ఏ మార్గదర్శి పోస్టర్ ఆవిష్కరించిన సీఎం
- పీ4పై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్




**అమరావతి, జులై 25(ఎల్లో సింగం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు 'ఐయమ్ ఏ మార్గదర్శి' బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ఐయమ్ ఏ మార్గదర్శి' పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను.. చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.

### నేటి బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శులు

"పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది" అని చంద్రబాబు అన్నారు.

### ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్..

"బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్దం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి." అని సీఎం అన్నారు.

### ఆగస్టు 15 నుంచి పీ4 ఫేజ్-1

"ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి." అని సీఎం సూచించారు. జూమ్  కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని 9,098 ఆలయాలకి 772 కోట్లతో పునర్నిర్మాణం

- జిల్లాలో ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి
- శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జూలై 26(ఎల్లో సింగం):** రాష్ట్రంలో ఆలయాల పునర్నిర్మాణం చేపడుతున్నట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లాకు విచ్చేసిన ఆయన ముందుగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని, శ్రీకూర్మంలో ఉన్న శ్రీకూర్మనాధ స్వామి వారిని స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలసి దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదట అమలు చేసింది ఎన్టీఆర్ భరోసా నెల నెల ఇచ్చే వివిధ రకాల ఫించన్లు ప్రతీ నెల 1వ తేదీ నాటికే ఇస్తున్నామని, ఒక వేళ 1వ తేదీ సెలవు దినమైతే ముందు రోజే ఫించన్లు సచివాలయ సిబ్బంది, ఉద్యోగుల ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. గతంలో గ్యాస్ స్టౌవ్ లు మహిళలకు అందించగా ప్రస్తుతం దీపం పథకం ద్వారా రెండు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం కింది ఒకే ఇంటిలో ఎంత మంది ఉంటే అందరికి వర్తింపజేసి వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేసినట్లు చెప్పారు.  భారత దేశానికి, మహిళలకు స్వాతంత్ర్యం వచ్చిన రోజు  ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం జిల్లాలో ఎక్కడికైనా వెళ్ల వచ్చన్నారు. రైతులకు అన్నదాత సుఖీ భవ కేంద్రం ప్రభుత్వం మూడు విడతలలో ఒక్కొక్క రైతుకి 6 వేల రూపాయలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలతో మొత్తం రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు చొప్పున మూడు విడతలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నెల నుండే అమలు చేయడం జరుగుతోందన్నారు. రైతుల జాబితా ఇప్పటికే సేకరించినట్లు చెప్పారు. రైతులకు పాసు పుస్తకాలు రాజముద్రతో ఉన్న పుస్తకాలను భూమి ఎవరిదైదే వారి పేరునే పాసు పుస్తకాలు రైతులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి కేబినెట్ సమావేశంలోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లే కాకుండా హామీలు ఇవ్వనివి కూడా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఒక వేధికగా చేసుకొని చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోవడానికి సుదూర ప్రాంతం నుండి శ్రీకాకుళం నియోజక వర్గంలో ఎమ్మెల్యే గొండు శంకర్‌తో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఒక్క రోజే 76వేల కోట్లు రూపాయలతో విశాఖలో పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నట్లు  పేర్కొన్నారు.

## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం"  ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

### మీరు పంపవలసినవి:

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com

# పీ4లో నేను సైతం: సీఎం కుటుంబం

- పేదరికానికి శాశ్వత పోరాటం ప్రారంభం
- 5.74 లక్షల బంగారు కుటుంబాలు దత్తత
- 15 లక్షల లక్ష్యం దిశగా పీ4 వేగం
- 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో సీఎం స్పష్టత
- ఆగస్టు 10లోగా సర్వే పూర్తి చేయండి
- ఎన్ఆర్ఐలతో గ్రామాల దత్తత
- ఫండ్-ఎ-నీడ్ ద్వారా నేరుగా సాయం
- కార్పొరేట్ భాగస్వామ్యంతో కమ్యూనిటీ అభివృద్ధి
- డిజిటల్ ప్రచారం... ఆటోమెసేజ్‌తో అవగాహన
- ఒక్కొక్కరికి ఒక్క కుటుంబం - అదే మార్పు
- సామూహిక బాధ్యతకు మార్గదర్శుల స్ఫూర్తి కావాలి
- ఇప్పటివరకు రాష్ట్రంలో 5,74,811 బంగారు కుటుంబాల దత్తత



**అమరావతి, జూలై 25(ఎల్లో సింగం) :** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు...శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగాస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా... మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు.

### ఆగస్ట్ 10లోగా పీ4 ప్రాధాన్యతల సర్వే:

'బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు.

### మార్గదర్శులుగా 57,503 మంది నమోదు

ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని...మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### 3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు.

# పీ-4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

## - రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**అమరావతి, జూలై 25(ఎల్లో సింగం):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు పీ-4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు.. 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా



ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు.

### ప్రజా భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ

ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున్న అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ-4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు.

### ఈ మెయిళ్లతో సంప్రదింపులు

కార్పొరేట్‌కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్‌ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించొచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు లైబ్రరీలు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చునన్నారు. నిర్మాణాలు, మెటీరియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు directorapbcwelfare@gmail.com మెయిల్‌కు గాని, 6300876401, 7989344521 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత ఆ ప్రకటనలో పిలుపునిచ్చారు.

# అమరావతి ఆగదు.. మాటిచ్చాం... కార్యాచరణ ప్రారంభం!

## *రాజధానిపై దుష్ప్రచారాలను నమ్మొద్దు: మంత్రి నారాయణ*

- **3 ఏళ్లలో అమరావతి 100% పూర్తవుతుంది**
- **మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు, వసతులందుబాటులోకి**
- **పాత తప్పిదాల్ని సరిదిద్దే నూతన ఆత్మవిశ్వాసం**
- **సింగపూర్-ఏపీ సంబంధాల పునరుద్ధరణ దిశగా చర్యలు**
- **దశల వారీగా 4000 ఫ్లాట్లతో టౌన్‌షిప్ నిర్మాణం**
- **రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులకు వేగం**
- **యూనివర్సిటీలు, హాస్పిటల్స్, స్కూళ్లతో సమగ్ర ప్రణాళిక**
- **సింగపూర్ ఒప్పందం నిలిపివేసిన వైసీపీ ధోరణి వల్ల నష్టం**
- **నెమ్మదిగా కాదు.. నిర్ధిష్టంగా ముందుకు అమరావతి**



**అమరావతి, జూలై 25(ఎల్లో సింగం):**
రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలకు, అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు.అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ – 1,టైప్ – 2,గ్రూప్ – డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు...అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్ధిక వ్యవస్థను సర్వనాశనం చేసింది. అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది. పాత టెండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై,ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేసాం. ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం. ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి.

నాన్ – గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం...వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం...వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయిందని, మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు. భవనాల నిర్మాణాలతో పాటు రోడ్లు, తాగునీరు, డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి. మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుందన్నారు.

కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం. ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి. ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురాను న్నాయి. అలాగే ఈ రెండు యూనివర్శి టీలు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి పూర్తిచేస్తున్నా మని మంత్రి నారాయణ అన్నారు.

### రైతుల ప్లాట్లలో త్వరలో అభివృద్ధి పనులు

రాజధానికి భూములిచ్చిన రైతులకు తిరిగిచ్చిన ప్లాట్లలో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాల వల్ల కొంచెం ఇబ్బంది ఉందని.. ఆయా పనులకు ఇప్పటికే టెండర్లు కూడా పూర్తి చేసామని అన్నారు. 360 కిమీ మేర ట్రంక్ రోడ్లు,1500 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లకు టెండర్లు పూర్తయ్యాయి. కొండవీటి వాగు,పాలవాగు,గ్రావిటీ కెనాల్ పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ అన్నారు.

### సింగపూర్ ప్రభుత్వాన్నీ వేధించిన వైసీపీ

గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు.. 2014–19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివృద్ధి కోసం ముందుకెళ్లాం. రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం. దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు. అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు. దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయి.

## ఎల్లో సింగం ఆధ్వర్యంలో

# జీవితాన్ని మత్తులో నాశనం చేయవద్దు

## *- ప్రజానాడి పిలుపు*



**మంగళగిరి, జూలై 21(ఎల్లో సింగం):**
యువత మత్తు వ్యసనానికి బానిస కాకుండా, ఉన్నత స్థాయికి ఎదగాలని దృఢ సంకల్పంతో ఎల్లో సింగం ఆధ్వర్యంలో “ప్రజానాడి” రూపంలో యువత ఎదుగుదల లక్ష్యంగా డ్రగ్స్ మరియు మానవ సంబంధాలపై మంగళగిరిలో పట్టణంలో వున& కేకేఆర్ మున్సిపల్ హై స్కూల్, నూతంకిలో పీఎంశ్రీ జేడ్పీ హై స్కూల్‌లో శు క్రవారం విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో మత్తు వ్యసనం బారీన పడకుండా మానవ సంబంధాలపై స్పష్టత కల్పించారు.

ఈ కార్యక్రమంలో ‘ప్రజానాడి చైతన్యంతో యువతకు జీవిత దిక్సూచి’ అని మత్తు పదార్థాల దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. యువత మత్తు వ్యసనంలో చిక్కుకుంటే వారి వ్యక్తిగత, సామాజిక ప్రగతికి పెద్ద ముప్పు అని హెచ్చరించారు. అందువల్ల యువత మత్తుకు దూరంగా ఉండాలని, తమ లక్ష్యాలపై కేంద్రీకరించాలని సూచించారు.

అంతేకాకుండా, మానవ సంబంధాల పట్ల అవగాహన పెంపొందించడమూ ఈ కార్యక్రమంలో ముఖ్యాంశంగా నిలిచింది. “ప్రజానాడి” మంచి మానవ సంబంధాలు జీవితాన్ని సంతోషకరంగా, విజయవంతంగా తీర్చిదిద్దడంలో ఎంత కీలకమో వివరించారు. యువతలో బలమైన సంబంధాలు, అవగాహన కలిగితేనే సమాజంలో మంచి మార్పులు సాధ్యమవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్లో సింగం ఛైర్మన్ వి.సూర్య చౌదరీ, డైరెక్టర్ నవీన్, కెమెరా మ్యాన్ సౌరభ్ కూమార్, ఎస్ కే రాజు కళ బృందం, నవులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# బొబ్బర్లంక గ్రామాన్ని విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నాం

**-గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్లు నిర్మించాం**

**-నూతన కమ్యూనిటీ హాలు ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**





మోపిదేవి: :జులై 25::ఎల్లో సింగం న్యూస్

బొబ్బర్లంక గ్రామాన్ని విస్తృతంగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం మోపిదేవి మండలం బొబ్బర్లంక ఎస్సీ కాలనీలో జిల్లా పరిషత్ 15 శాతం ఎస్సీ నిధులు రూ.10 లక్షలు, మండల పరిషత్ సాధారణ నిధులు రూ.5లక్షలు కలిపి రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బర్లంకతో చిన్ననాటి నుంచి అనుబంధం ఉందన్నారు. బొబ్బర్లంక ఎస్సీ కాలనీవాసులు తనతో ఎంతో ఆత్మీయంగా ఉండేవారన్నారు. ఇక్కడ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి టీడీపీ ప్రభుత్వంలో రావెళ్ల కిషోర్ బాబు మంత్రిగా ఉన్న సమయంలో రూ.10 లక్షలు మంజూరు చేయించినా ప్రభుత్వం మారటంతో, ఆ నిధులు కాన్సిల్ చేశారని తెలిపారు. బొబ్బర్లంక ఎస్సీ కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు రూ.10 లక్షలు, ఎంపీపీ రావి దుర్గావాణి సహకారంతో రూ.5లక్షలు మంజూరు చేయటంతో గ్రామ సర్పంచ్ దొప్పలపూడి గంగా భవాని సహకారంతో ఈ కమ్యూనిటీ హాలు నిర్మాణం పూర్తి కావటం శుభ పరిణామం అన్నారు. ఇటీవల కృష్ణానదికి భారీ వరదలు వచ్చిన సమయంలో సహాయక చర్యలకు గ్రామస్థులు ఎదుర్కొన్న ఇబ్బందులు గమనించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.95.70 లక్షలతో గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్లు పూర్తయ్యేలా మొత్తం 17 సీసీ రోడ్లు, ఒక ప్రహరీ నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, ఎంపీడీఓ జంగం స్వర్ణ భారతి, పంచాయతీరాజ్ విభాగం డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈఈ బొప్పన శ్రీనివాస్, సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి, ఉప సర్పంచ్ లింగం బసవ శంకరరావు, పంచాయతీ కార్యదర్శి కొల్లిపర రామకోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదిటి జనార్ధనరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు, లింగం సముద్రాలు, కోనేరు చంద్రమౌళి, బాల తేజ, కోనేరు వెంకటేశ్వరరావు (చంటి ), మాజీ ఎంపీపీ మోర్ల జయలక్ష్మి, మేడికొండ విజయ్, లింగం జయంతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను

## చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య

చీరాల (ఎల్లో సింగం) జులై 25

చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన చీరాల నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారు, ప్రజలను నేరుగా కలుసుకొని వారి సమస్యలను స్వయ%శీ%గా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు, చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మద్దులూరి మాల కొండయ్య గారు అన్నారు, ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధముగా అధికారులు పనిచేయాలని సూచించిన ఎమ్మెల్యే శ్రీ మద్దూలూరి మాలకొండయ్య గారు, చీరాల నియోజకవర్గ ప్రజల నుండి స్వయముగా ఫిర్యాదులను స్వీకరించారు రానున్న రోజులలో అని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని చీరాల ఎమ్మెల్యే శ్రీ మద్దూలూరి మాల కొండయ్య గారు



అన్నారు, సుమారుగా 210 అర్జీలు రాగా పెన్షన్ 40 అర్జీలు,ఇళ్ల స్థలాల 170 అర్జీలు,ఈ కార్యక్రమంలో చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, వేటపాలెం మండల మహిళా అధ్యక్షురాలు యర్రా శివ నాగ మల్లేశ్వరి,నాగలక్ష్మి, తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తత్కాల్ సేవలు పునరుద్ధరించాలి

మచిలీపట్నం :జులై 25::ఎల్లో సింగం న్యూస్




చల్లపల్లిలో రైల్వే తత్కాల్ సేవలు పునరుద్ధరించాలి అని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మచిలీపట్నం పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ బీ.శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. గతం లో నందమూరి హరికృష్ణ రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో చల్లపల్లి పోస్ట్ ఆఫీసులో రైల్వే టికెట్ల బుకింగ్ తత్కాల్ కౌంటర్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇటీవల నిలిచిన ఆ కేంద్రం సేవలు పునరుద్ధరించాలని కోరారు.

## ఈవ్ టీజింగ్ సమస్యలపై విద్యార్థులకు అవగాహన

చల్లపల్లి :జులై 25::ఎల్లో సింగం న్యూస్



జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధర రావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, చల్లపల్లి పోలీస్ స్టేషన్ సీఐ కే.ఈశ్వరరావు చల్లపల్లి ఎస్సై పి ఎస్ వి .చంద్రశేఖర్ మరియు శక్తి టీమ్ ఆధ్వర్యంలో చల్లపల్లి గవర్నమెంట్ స్కూలు నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెడు ఆకర్షణల వల్ల కలిగే ప్రమాదాలు మరియు ఈవ్ టీజింగ్ సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెడు స్నేహాలు, నిషేధిత వస్తువుల వాడకం, మరియు ఈవ్ టీజింగ్ వంటి సంఘటనల వల్ల కలిగే నష్టాలపై సవివరంగా చర్చించారు.

1. చెడు ఆకర్షణల దుష్ఫలితాలు:

చెడు ప్రవర్తన వల్ల విద్యార్థుల భవిష్యత్తు, ఆరోగ్యం మరియు కుటుంబ సంబంధాలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయని వివరించారు.

మంచి ప్రవర్తనను పాటించడం, ధైర్యంగా ఉండటం, మరియు నైతిక విలువలతో జీవన విధానాన్ని అనుసరించడం ఎంత ముఖ్యమో వివరించారు.

2. ఈవ్ టీజింగ్ నివారణ:

ఈవ్ టీజింగ్ సమస్యలు, మరియు దానిపై చట్టపరమైన చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మహిళల భద్రతను కాపాడడంలో శక్తి టీమ్ చురుకుగా పనిచేస్తుందని తెలియజేశారు.

ఏదైనా సమస్య ఎదురైనప్పుడు డయల్ 112 లేదా 1930 టోల్ ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయమని సూచించారు.

## ఏజెన్సీలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధులకు మందులు అందుబాటులో ఉంచాలి

**రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం**

రంపచోడవరం జూలై 25 (ఎల్లో సింగం ప్రతినిధి):

శుక్రవారం రంపచోడవరం మండలం సీతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాజెక్ట్ అధికారి ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన వైద్యాధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా కావలసిన మందులు ఎప్పటికప్పుడు ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. ఎవరైనా జ్వరాలతో వచ్చిన రోగులను వెంటనే వైద్య పరీక్షలు చేసి రక్త నమోనాలు స్వీకరించి ఆయా వ్యాధులకు సంబంధించిన మందులు రోగులకు ఉచితముగా అందజేయాలని ఆయన అన్నారు. ఈ ఆసుపత్రి పరిధిలో ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నది అదేవిధంగా ఎంతమంది బాలింతలు ఉన్నది ఆయన ఆరా తీశారు. ప్రతిరోజు సుమారు ఎంతమంది అవుట్ పేషెంట్లు వచ్చుచున్నది ప్రస్తుతం ఆసుపత్రిలో ఎంతమంది రోగులు ఉన్నది ఆయన



ఆరా తీశారు. ఈ ఆసుపత్రిలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది అదేవిధంగా ఎంతమంది సిబ్బంది ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

## సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం... ప్రగతి సంక్షేమంతో పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**- రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**- రోగులకు పెట్టే భోజనాలు నాణ్యత పై కాంట్రాక్టర్‌ని నిలదీసిన శిరీష విజయ భాస్కర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ అబ్జర్వర్ కొల్లుబోయిన శ్రీనివాస్**



రంపచోడవరం జూలై 25 (ఎల్లో సింగం ప్రతినిధి)
మండలంలో రంప పంచాయతీ పరిధిలోని పందిరి మామిడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఉచిత గ్యాస్ పథకం, తల్లికి వందనం ఇలా పలు పథకాలు వారికి అందుతున్న తీరుపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారన్నారు. అదేవిధంగా రంపచోడవరం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి వైద్యులు అందుబాటులో ఉండి, రోగులకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రి వద్ద రోగులకు అందించే భోజన నాణ్యత బాగోలేదని కాంట్రాక్టర్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోగి పట్ల వైద్యులు స్నేహభావంతో మెలగాలని సూచించారు. అలాగే వైద్యులకు ఎటు వంటి ఇబ్బందు లున్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆస్పత్రి వద్ద ఆన్లైన్ సేవలపై వైద్యులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా దీనిపై రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేటప్పుడు వారు తీసుకుని వెళ్లవలసిన పత్రాలు ఫోన్ నెంబర్లు ఆధార్ కార్డుల పై గ్రామస్థాయిలో ఆశ మరియు ఏఎన్ఎం లో ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి చైతన్యం చేయాలని పేర్కొన్నారు. అనంతరం రంపచోడవరం మండలంలోని గురుకుల కళాశాల మరియు పాఠశాలలను సందర్శించి, అక్కడ అమలవుతున్న బోజన మెను ప్రకారంగా సక్రమంగా అందించాలని సూచించారు. మరియు విద్యార్థినిలతో ఎమ్మెల్యే శిరీష దేవి గారు ముచ్చటించి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు పట్ల శ్రద్ధ వహిస్తూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కాచి, చల్లార్చిన నీటిని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్, ఏఎంసి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, మాజీ మండల అధ్యక్షులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై నిరంజనీదేవి, బాపన్న దొర, చోటు, సింహాచలం,జి చిన్న బాబు, పండా చెల్లన్న దొర, వెంకన్న దొర, సురేష్, గణపతి, రమణ, జనసేన పార్టీ నాయకులు పాపులు శ్రీనివాసరావు, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోవా గవర్నర్‌గా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న... గజపతిరాజు



విజయనగరం::జులై 25::ఎల్లో సింగం న్యూస్.
పూజ్యులు గౌరవనీయులు ప్రియతమా సీనియర్ నేత శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా రేపు 26 వ తేది ప్రమాణం చేస్తున్న సందర్భంగా ఈరోజు విజయనగరం బంగ్లాలో కలిసి పాదాభివందనం చేసిన %శ్రీ%. మణికంఠ రాజు ... ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 25 సంవత్సరాలకు పైగా సేవలందించారు. 7 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014-2018లో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలిలో వాణిజ్య పన్నులు, ఆబకారీ, శాసనసభ వ్యవహారాలు, ఆర్థిక, ప్రణాళిక, మంత్రిమండలిలో వాణిజ్య పన్నులు, ఆబకారీ, శాసనసభ వ్యవహారాలు, ఆర్థిక, ప్రణాళిక, రెవెన్యూ వంటి శాఖల్లో మంత్రిగా పనిచేశారు. - విజయనగరం రాజవంశం చివరి మహారాజా పూసపాటి విజయరామ గజపతిరాజు కుమారుడు. సింహాచలం ఆలయం, మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వంటి సంస్థల చైర్మన్. మన్సస్ సంస్థ ల ద్వారా దానధర్మాలకు ప్రసిద్ధి. మహనీయులకు దక్కిన అరుదైన గౌరవం అని మణికంఠరాజు అన్నారు

# ఏడాది పాలనలో ప్రజల్లో సంతృప్తి





అవనిగడ్డ.. జులై 25 ఎల్లో సంగం న్యూస్
రాష్ట్రాన్ని వైకాపా అప్పుల ఊబిలోకి నెడితే కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తోందని తెలుగుదేశం నేతలు పేర్కొన్నారు. అవనిగడ్డ మండల పరిధిలోని మేడిలంకలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నేతలు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా రాష్ట్ర ప్రభుత్వ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొందన్నారు. గత వైకాపా పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందన్నారు. ఇంటింటికీ తిరిగి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్రా సుధాకర్, బండే రాఘవ, పర్చూరి దుర్గాప్రసాద్,మండలి రామ్మోహన్ రావు, మెగావత్తు గోపి, బట్టు నరసింహారావు, కమ్మిలి సుబ్రమణ్యం, గరికిపాటి కృష్ణారావు, గోశాల బాలకోటయ్య, బచ్చు రాఘవయ్య, షేక్ బాబావలి,మెరుగు సోమిరెడ్డి,పెనుమాక రాజు, పెనుమాక ప్రసాద్, నాగార్జున, కోటేశ్వరరావు, సత్యనారాయణ, పీత వెంకటేశ్వరరావు మోపిదేవి నారాయణ, కారుమూరి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు

## త్రాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసే ప్రారంభోత్సవం



హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా మొత్తం 77 చెరువులకు సాగు మరియు త్రాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసే ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు లి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారు, పత్తికొండ శాసనసభ్యులు శ్రీ కె.యి. శ్యాంబాబు గారు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిగారు, హాజరై నీటిని విడుదల చేశారు. డోన్, పత్తికొండ నియోజకవర్గాల్లోని 77 చెరువులకు సాగు, త్రాగునీటివిడుదల ద్వారా స్థానిక రైతులకు సాగు అవసరాలు తీర్చబడి, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి కొరతకు ముగింపు పలికే అవకాశం ఏర్పడిందని నాయకులు పేర్కొన్నారు.

# కైకలూరు 126 వ బూత్ లో సుపరిపాలన లో తొలి అడుగు 4.1 కార్యక్రమం



కైకలూరు
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు 126 వ బూత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు - విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలన లో - తొలి అడుగు 4.1 కార్యక్రమంలో " పాల్గొని సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించి సమస్యలను నమోదు చేయించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మాజీ సర్పంచ్ తెంటు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పాలనతో రాష్ట్రానికి భరోసా

**-బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.**

**-ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి**





పత్తికొండ జులై 25

కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. కృష్ణగిరి మండలం బొంతిరాళ్ల గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన స్థానిక ఎమ్మెల్యే పత్తికొండ కేఈ శ్యాం కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పెరిగిన పింఛన్లు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని పెరిగిన పింఛన్లు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని సైతం మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రజలకు వివరించారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు సౌకర్యాలు అమలుకానున్నాయని తెలిపారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, కూటమి నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు

# జమీన్ రైతు ఓ బ్లాక్ మెయిల్ పత్రిక

**- జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తున్న డోలేంద్ర ప్రసాద్ కు తగిన బుద్ధి చెబుతాం.**

**- జమీన్ రైతు అబద్దపు రాంతలను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**- విపిఆర్ పై అబద్ధపు కథనాలు రాసిన డోలేంద్రప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి.**

**- డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, టిడిపి నాయకులు కమలాకర్ రెడ్డి.**



జమీన్ రైతు పత్రిక అధిపతి డోలేంద్ర బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని నెల్లూరు కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. జర్నలిజం ముసుగులో బ్రోకరిజం చేస్తున్న డోలేంద్ర ప్రసాద్ కు తగిన బుద్ధి చెబుతామన్నారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి పేరిట ప్రసాద్ రాసిన దుర్గమార్గపు కథనాలను ఖండిస్తున్నామని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిపై ఇప్పటికే పలుమార్లు కథనాలు రాసినా నిజా నిజాలు తెలుసుకొని రాస్తారులే అన్న ఆలోచనతో సైలెంట్ గా ఉన్నామని, కానీ జమీన్ రైతు పేపర్ హద్దులు దాటుతుండడంతో నిలదీయాల్సి వచ్చిందనిచెప్పారు.ఆయన రాసినకథనానికి సంబంధిచిన ఆధారాలను అడిగామని, ఎలాంటి సమాధానంచెప్పలేదన్నారు. ఎవరు డబ్బులుఇచ్చారు నిరూపించాలని గట్టిగా ప్రశ్నించారు. ఆధారాలు ఉంటే రాయడంలో తప్పు లేదని కానీ ఇలా అవాస్తవాలు రాస్తూ విపిఆర్ గారిని డీఫ్రేమ్ చేయాలని చూడటం సహించలేమన్నారు. రాజకీయాల్లోకి రాకముందే అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఘనత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిది అన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమం చేసిన ఆయనపై దురుద్దేశంతో ఇలాంటి రాతలు రాయడాన్ని సభ్య సమాజ అంగీకరించదని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు కథనాలు రాయడం మంచి పద్ధతి కాదని, మరొకసారి ఇలాంటివి జరిగితే తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ.. వేమి రెడ్డి గారిపై చేసిన ఆరోపణను నిరూపించాలని డిమాండ్ చేస్తే దానికి డోలెంద్రప్రసాద్ నీళ్లు నమలారని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం పార్టీ ఆఫీసు కడుతున్న విషయాన్ని కూడా వక్రీకరించడం దారుణం అన్నారు. గతంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి దగ్గర నుంచి ఎంత లబ్ధి పొందావో గుర్తు తెచ్చుకోవాలని చెప్పారు. విపిఆర్ గారి గురించి ఆరోపణలు చేస్తే నమ్మేస్థితిలో నెల్లూరు ప్రజలు లేరని స్పష్టం చేశారునమ్మేస్థితిలో నెల్లూరు ప్రజలు లేరని స్పష్టం చేశారు. . ఇప్పటికైనా డోలెంద్ర ప్రసాద్ తన తప్పును గమనించి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తామని తేల్చి చెప్పారు.

# పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారు**

**-పీ-4 కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉంది**

**-అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**

**-సీఎంతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం జులై 25

పేద కుటుంబాలను ఉన్నత స్థానానికి తీసుకురావడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, తహసిల్దార్ హరి కుమార్, ఎంపీడీవో దివాకర్, ఎస్ఈ చంద్రశేఖర్, పీ-4 సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 లోగోను ఆవిష్కరించి ఎమ్మెల్యేలకు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారని..దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అనంతపురం నగరంలో చదువుకుని ఎంతోమంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. అలాంటివారిని ఇందులో మార్గదర్శిగా ఉండేలాగా చూడాలన్నారు. స్థానికంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ఇతర కార్పొరేట్ సంస్థల వారిని కూడా పేద స్థానికంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ఇతర కార్పొరేట్ సంస్థల వారిని కూడా పేద కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. అనంతపురం జిల్లా వంటి వెనకబడిన ప్రాంతంలో పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని.. ఈ కార్యక్రమం ద్వారా చాలామందికి మేలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకొని స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే

# మద్యం కుంభకోణం కేసులో త్వరలో పెద్ద తలకాయలు బయటకొస్తాయి

**-సిట్ అన్ని ఆధారాలతోనే ముందుకెళ్తోంది ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-13వ డివిజన్ ఉమా నగర్ లో ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**

**-అభివృద్ధి చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకుల విమర్శలు**

**-రెడ్ బుక్ అమలు చేసి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

మద్యం కుంభకోణంలో త్వరలో పెద్ద తలకాయలు బయటికి వస్తాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 13వ డివిజన్ ఉమానగర్ లో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి రేణుకా యల్లమ్మ గుడి వద్ద నుంచి ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యేకు ప్రజల నుంచి మంచి స్పందన కనిపించింది. సంక్షేమ పథకాలు అందుకున్న తీరుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కొన్నిచోట్ల సాంకేతిక కారణాలతో పథకాలు అందలేదని ప్రజలు చెప్పారు. ఈ విషయాన్ని వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తొలి ఏడాదిలోనే దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. ఇది చూసి ఓర్వలేకనే వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తున్నారన్నారు. ప్రజల్లో ఎక్కడ మాకు మంచి పేరు వస్తుందన్న ఆందోళన వైసిపి నాయకుల్లో ఓర్వలేకనే వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తున్నారన్నారు. ప్రజల్లో ఎక్కడ మాకు మంచి పేరు వస్తుందన్న ఆందోళన వైసిపి నాయకులలోకనిపిస్తోందన్నారు. గతంలో ఎవరూ చూడని, వినని విధంగా మద్యం కుంభకోణానికి పాల్పడ్డారన్నారు ఇందులో కేందిస్తాయి నాయకుల దగ్గర నుంచి అధికారులు, మిథున్ రెడ్డి లాంటి వారు కూడా ఉన్నారన్నారు. సిట్ అన్ని ఆధారాలతో అరెస్టులు చేస్తోందన్నారు. మిథున్ రెడ్డి అరెస్ట్ కూడా ఇందులో భాగమేనన్నారు. త్వరలో ఈ కేసులో పెద్ద తలకాయలు కూడా అరెస్టు అవుతాయని ఎమ్మెల్యే అన్నారు. మిథున్ రెడ్డి మొదటినుంచి ఒక దొర లాగా వ్యవహరిస్తుంటారని.. ఆయనకు జైల్లో కూడా దొర లాగానే ఉండాలని కోరుకుంటున్నారన్నారు. కానీ కోర్టు ఆదేశాల ప్రకారం జైల్లో సౌకర్యాలు కల్పిస్తారని స్పష్టం చేశారు. రెడ్ బుక్ అమలు చేసి ఉండి ఉంటే ఈరోజు పరిస్థితి వేరే లాగా ఉండేదన్నారు. మా పార్టీ వారికి మానవత్వం ఉందన్నారు. ఈ ఏడాది కాలంలోనే వైసీపీ నాయకులే చాలా మంది టిడిపి నాయకులను పొట్టన పెట్టుకున్నారన్నారు. జగన్ రెడ్డి ఒక మానవత్వం లేని నాయకుడని.. అందుకే తన వాహనం టైర్ కింద వ్యక్తి చనిపోతే కూడా శవాన్ని పక్కకు పడేసి పర్యటన సాగించారని ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ టిడిపి నాయకులు నారాయణస్వామి, బండి కాశీ విశ్వనాథ్, నర్మదా, నాయుడమ్మ, రామకృష్ణ, సురేష్, నాగార్జున, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగుమహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి





సుధాకర్ యాదవ్, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి నాయకుడు రాయల్ మధు, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టీఎన్టీయుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, రూపనగుడి రవి రాయల్, మణి రవి, వడ్డే భవాని తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరు సుపరిపాలనలో - తొలి అడుగు 4.1 కార్యక్రమం



**కైకలూరు**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కైకలూరు మండలం కైకలూరు ఓరియంటల్ స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు – విద్యా ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి ఛైర్మన్ – మాజీ మంత్రి వర్యులు – కైకలూరు నియోజకవర్గ పెద్దాయన – శాసనభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి " సుపరిపాలనలో – తొలి అడుగు 4.1 కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులను కలిసి సంవత్సరకాలం లో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ కార్యక్రమాలను వివరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాంధ్ర.. స్వర్ణాంధ్రకు వెలుగుబాట

**-సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**

**-ఆగస్టు 7 నుంచి ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు**

**-జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ,**

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి అక్షరాంధ్ర వెలుగుబాట అని.. సమష్టి కృషితో అక్షరాస్యత కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఉల్లాస్- అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమంపై కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి అక్షరాస్యత లక్ష్యాలను చేరుకునేందుకు సరైన ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు. వయోజనులైన నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందని, వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషిచేయాలన్నారు. 2024-25లో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం కింద ఎంపిక చేసిన 16 గ్రామీణ మండలాల్లో నిరక్షరాస్యులయిన స్వయం సహాయక సంఘ మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ ఏడాది అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ద్వారా ఈ నెల 31వ తేదీ నాటికి మండలాల్లో వాలంటీర్ టీచర్లను గుర్తించి, మ్యాచింగ్ %-% బ్యాచింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటీర్ టీచర్‌ను మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 28 వరకు ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం ఉంటుందని, తర్వాత మండలస్థాయిలో వాలంటీర్ టీచర్లు, రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ఆగస్టు 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ తరగతుల్లో ఫంక్షనల్ లిటరసీతో పాటు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యతలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మార్చి నెలలో వారికి అసెస్‌మెంట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.కార్యక్రమంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి జి.ప్రసాదరావు, డీఈవో యూవీ సుబ్బారావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ఒక చెట్టు

**విజయవాడ,**

నరసాపురం శ్రీ వై ఎన్ కళాశాల నందు భారత ప్రభుత్వం యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువభారత్ పశ్చిమగోదావరి జిల్లా మరియు జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో అమ్మ కోసం ఒక చెట్టు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం పట్టణ సబ్ ఇనస్పెక్టర్ జయ లక్ష్మీ విచ్చేసి, ' పర్యావరణ పరిరక్షణకు మనందరం కృషి చేయాలని, రానున్న రోజుల్లో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛా ఆరోగ్య వాయువులను పీల్చుకోవాలంటే యువతైన మీరందరూ మొక్కలను నాటి,వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని, అదీ కూడా మీ తల్లి పేరుపై నాటినట్లయితే దానిని జాగ్రత్తగా పెంచుతారని తద్వారా పర్యావరణానికి మన వంతు సాయం చేసిన వారవుతారని, కాబట్టే ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని, మీ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం మీ బాధ్యత అని చెబుతూ, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, లేకపోతే మీరు చాలా సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందని, ఇంట్లో తల్లిదండ్రులకు కూడా ఇబ్బందులు పడతారని కాబట్టి మీరు బాధ్యతాయుతంగా ఉంటే అంతా సామరస్యంగా ఉంటుందని' అన్నారు. తదనంతరం పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు.



అటు పిమ్మట మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు, డీన్ ఆచార్య గంధం శ్రీ రామకృష్ణ, హెచ్ ఆర్ డి డైరెక్టర్ డా చినమిల్లి శ్రీనివాస్, జాతీయ సేవా పథకం యూనిట్ ఆఫీసర్స్ చింతా సోమేశ్వరి, సాధె యాకోబు, అక్షర యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఓసూరి కుసుమ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన

**-చంద్రన్న పాలనలో ప్రతి ఇంట్లో ఆనందాల వెలుగులు..**

**-ఏడాది పాలనపై అడుగడుగునా ప్రజల ఆనందోత్సాహం**



కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం కొత్త నందా పాలెం గ్రామంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారు, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొన్నారు. ముందుగా ఐదరపేట నుండి కొత్త నందాయపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కొత్త నందాయపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన లభించింది అక్క చెల్లెమ్మలు, ప్రజలు ఎదురొచ్చి పూలమాలు వేసి హారతులు పట్టి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రతి ఇంట్లో సాదరంగా ఆహ్వానించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి పాలనలో ప్రభుత్వం పై తమకున్న నమ్మకాన్ని చాటి చెప్పారు. గ్రామస్థుల ఆనందోత్సాహాల మధ్య ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అందించిన సంక్షేమం వివరాలు తెలియజేసి కరపత్రాలను పంపిణి చేశారు.. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,రూరల్ పార్టీ అధ్యక్షుడు ముక్కావల సాంబశివరావు, పిట్టలవానిపాలెం మండల

# సీఎం.ఆర్.ఎఫ్ సాయం వేలమంది ప్రాణాలు కాపాడింది: ప్రత్తిపాటి

**- అత్యవసర వైద్యచికిత్సలు అవసరమైన వారికి ప్రభుత్వసాయం ఎంతో ఉపయోగపడుతోంది : ప్రత్తిపాటి.**

**- ఆపత్కాలంలో మనకు అండగా నిలిచే ముఖ్యమంత్రి ఉండటం ప్రజలకు వరం : ప్రత్తిపాటి**



అత్యవసర వైద్య చికిత్సలు అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం ఎంతగానో ఉపయోగపడుతోందని, ఇప్పటికే వేలమంది ప్రాణాలు కాపాడిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం తన నివాసంలో ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని ప్రత్తిపాటి లబ్ధిదారులకు, అనారోగ్యబాధితుల కుటుంబసభ్యులకు అందించారు. 43 మంది లబ్ధిదారులకు రూ.24.13 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేసిన ప్రత్తిపాటి లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనారోగ్య సమస్యలు... తీవ్రమైన జబ్బులు... ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న లక్షలాది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) సాయం కొత్త వెలుగులు నింపుతోందని ప్రత్తిపాటి చెప్పారు. ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాల్లోని వారికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా ఖరీదైన వైద్యసేవలు అందిస్తున్న కూటమిప్రభుత్వంపై ప్రజలు చెక్కుచెదరని విశ్వాసంతో ఉండాలని ప్రత్తిపాటి సూచించారు. చంద్రబాబు ఆపత్కాలంలో సదా ప్రజలవెన్నంటి నిలుస్తున్నారని, అటువంటి నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం నిజంగా మనందరికి వరమనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, నాయకులు తదితలున్నారు.

# విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసిపి పార్టీ కంకణం కట్టుకుంది..!

**-రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేసిన పార్టీ వైసిపి..!**

**-బాబు బ్రాండ్ తో రాష్టానికి పెట్టుబడులు వస్తున్నాయి..!**

**-లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది..!**

**-సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో, మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్..!**



వింజమూరు జూలై 25

ప్రశాంతతకు మారుపేరైన తెలుగు రాష్ట్రాలలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసిపి పార్టీ కంకణం కట్టుకుందని, సమాచార మరియు హౌసింగ్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండల కేంద్రం లోని వింజమూరు పట్టణం యాదవ్ బజార్ నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారితో కలిసి సమాచార మరియు హౌసింగ్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.ముందుగా ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మంత్రి గారికి ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నాయకులు గజమాలతో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారిని మంత్రి కొలుసు పార్థసారథి గారిని సత్కరించారు. అనంతం యాదవ బజార్ నందు ప్రతి గడపకు వెళ్లి వారితో సన్నిహితంగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, తదితర పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. వారి వద్ద నుండి సమాధానాన్ని రాబట్టారు. మహిళలు వృద్ధులు పెద్దలు అందరూ ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆనందంగా మాట్లాడారు. టెక్నికల్ ప్రాబ్లం వల్ల పథకాలు అందని లబ్ధిదారులు, పథకాలు అందలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సరి చేసుకుంటే సంక్షేమ పథకాలు అందుతాయని, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారు. అనంతరం విలేకరులతో మంత్రి మాట్లాడుతూ, వైసిపి నాయకులు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నారని వీటిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో లక్ష కోట్లు పెట్టుబడులే లక్ష్యంగా పరిశ్రమలు స్థాపించి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే పదివేలలక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. బాబు బ్రాండ్ తోనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఆ బూసి మళ్లీ అధికారంలోకి రాదని, ముఖ్యమంత్రి చెప్తున్నారంటే, పెట్టుబడుదారులు ఎంత భయపడ్డారు అర్థం చేసుకోవాలన్నారు. బటన్ నొక్కడం తప్పితే ఏ పని చేయని వైసీపీ ప్రభుత్వం, ఏమి చేయలేక రాష్ట్రంలో విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. గంజాయి, బంగాకు, పరామర్శించడానికి వెళ్లి, ఒకరిని పొట్టన పెట్టుకున్నారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీల అభివృద్ధికి కట్టుబడి నేరుగా పంచాయతీకి నిధులను అప్పగించడం జరిగిందన్నారు.సహించని వైసిపి నాయకులు, రాష్ట్రంలో అలజడులు సృష్టిస్తున్నారని తెలిపారు

# 104 ద్వారా వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ రవీంద్ర

సీతంపేట జూలై 25 (ఎల్లో సింగం)



సీతంపేట మండలం దిబ్బగూడ గ్రామంలో డాక్టర్రవీంద్ర ఆధ్వర్యం లోశుక్రవారం 104 ద్వారా వైద్య శిబిరం నిర్వహించారు, ఈ శిబిరానికి దీర్ఘకాలిక వ్యాధితోబాధపడుతున్న వారు వయావృద్ధులు, గర్భిణీలు, జ్వరంతో బాధ పడినవారికి అన్ని వైద్య పరీక్షలు చేసి, వారికి కావలసిన ముందస్తు తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, దోమతెరలు వాడకం, పరిసరాలలో నీరు నిలువ లేకుండా ఉండే ప్రక్రియలుగురించి అవగాహన కలిపించడం జరిగింది. పరిసరాలుపరిశు భ్రంగాఉంచడం వల్ల ఎటువంటి వ్యాధులు శోకవని వారు సూచించారు.పాఠశాలలు మరియూ అంగన్వాడీలు పరిశీలించి, పిల్లలకు పరీక్షలునిర్వహించి, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించడంజరిగింది. తదుపరి అంగన్వాడీ రిజిస్టర్లు పరిశీలించి, పిల్లలకు వంటగది మరియు వండిన ఆహారపదార్థాలు నీ పరిశీలించి సిబ్బందికి తగినజాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు, 80మంది వైద్యసేవలు వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ వైద్య సిబ్బంది 104 సిబ్బందిపాల్గొన్నారు.

# కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభయ భవిత

కుప్పం: జూలై 27/(ఎల్లో సింగం)



అభయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ టి వి రమణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అభయ భవిత అవగాహన కార్యక్రమం ద్వారా ఆడపిల్లలు పట్ల సమాజంలో జరుగున్న దాడులు, అవమానాలు, అత్యాచారాలు పట్ల ఉదాహరణలతో కార్యక్రమం ప్రారంభించి జీవితం మనదే – జీవమూ మనదే అని చెప్తూ అప్రమత్తం, భద్రత సామాగ్రి, సహాయం కోరడం, అనుచిత స్పర్శ, ఎలాంటి విషయంలో ప్రతిఘటించటం, సహాయ నంబర్లకు ఫోన్ చేయడం వంటి విషయాలు క్షున్నంగా చెప్పడం సునాయసంగా పిల్లలు నేర్చుకున్నరని కాలేజి ప్రిన్సిపాల్ మూర్తి ,మహిళా సిబ్బంది తెలియచేసారు.ఈ కార్యక్రమం లో కుప్పం ప్రజా సేవా ఫౌండేషన్ మరియు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుప్పం నియోజకవర్గ చైర్మన్ ఎం. శివాజీ ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా వైస్ చైర్మన్ శరవణ కె 24 న్యూస్ ఛానల్ ఏపీ ఇన్చార్జ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ శ్రీహరి ఆకస్మిక మృతి

### బి బి ఎస్ చైర్మన్ చంద్రకళ రెడ్డి, ఏపీ మీడియా ఫెడరేషన్ మెంబర్, సీనియర్ జర్నలిస్ట్ నివాళులర్పించారు

తిరుపతి జూలై 25/ఎల్లో సింగం



సీనియర్ జర్నలిస్ట్, హెచ్ఆర్సీ కుటుంబ సభ్యులు శ్రీహరి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు అని పలువురు సీనియర్ జర్నలిస్ట్ సోదరులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత 45 సంవత్సరాలుగా రిపోర్టర్ గా ఎడిటర్ గా అనేక మ్యాగజైన్లను నడపడమే కాకుండా పలువురు జర్నలిస్టు సోదరులకు ఆదర్శప్రాయమయ్యారు. అంతేకాకుండా పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ పేదల పక్షపాతిగా శ్రీహరి కీర్తి ప్రతిష్టలు తెచ్చుకున్నారు. అలాంటి వ్యక్తి ఆకస్మిక మరణం జర్నలిస్టు సోదరులు జీర్ణించుకోలేకపోతున్నామని బాధపడ్డారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ దేహానికి పలువురు జర్నలిస్టులు పుష్పాంజలి ఘటించి ఘనంగా హెచ్ఆర్సీ కుటుంబ సభ్యులు చంద్రకళా రెడ్డి ,బిందు ,శోభమ్మ, లక్ష్మీదేవి ,భాస్కర్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వారు ధైర్యం చెప్పారు.